# జిల్లా విద్యా శాఖాధికారికార్యాలయము నల్లగొండ గారి ఉత్తర్వులు

ప్రస్తుతము: శ్రీమతి.పి .సరోజినీదేవి ,M.A.B.Ed.

ఉత్తర్వు.సంఖ్య:982/ B2 /2019

తేది.14.03.2019.

విషయము:-పాఠశాల విద్య – అన్ – ఎయిడెడ్ – యస్, ఆర్.ప్రైమ్ (S.R.Prime) స్కూల్ (ఇ.మీ) చర్లపల్లి (గ్రా) ,నల్లగొండ (మం) నల్లగొండ జిల్లాకు సంబంధించిన నర్సరీ నుండి 7 తరగతులకు (ఇం.మీ)లకు 2019-20 నుండి 2028-29 విద్యా సంవత్సరము వరకు మొదటి గుర్తింపు అనుమతి మంజూరికై ఉత్తర్వులు జారీ చేయుట – గురించి.

సూచన :
1. ప్రభుత్వ ఉత్తర్వు నెం. 01, విద్య,తేది.01.01.1994.
2. ప్రభుత్వ ఉత్తర్వు నెం. 91, విద్య,తేది.02.07.2005.
3. ప్రభుత్వ ఉత్తర్వు నెం. 114, విద్య,తేది.30.08.2005.
4. ప్రభుత్వ ఉత్తర్వు నెం. 41, విద్య,తేది.11.05.2006.
5. ప్రభుత్వ ఉత్తర్వు నెం. 23, విద్య,తేది.23.03.2006.
6. ప్రభుత్వ ఉత్తర్వు నెం. 58, విద్య,తేది 13.07.2006.
7. ప్రభుత్వ ఉత్తర్వు నెం. 74, విద్య,తేది 11.09.2006.
8. మండల విద్యాధికారి నల్గొండ గారి లేఖ సంఖ్య./1289/మం.వి.శా/2019,తేది:11.02.2019

<<ఖా>>

సూచన (8) లోని లేఖ ద్వారా మండల విద్యాధికారి, నల్లగొండ గారిచే సమర్పించబడిన – యస్, ఆర్.ప్రైమ్ (S.R.Prime) స్కూల్ (ఇ.మీ) చర్లపల్లి (గ్రా) ,నల్లగొండ (మం) నల్గొండ జిల్లాకు సంబంధించిన నర్సరీ నుండి 7 తరగతులకు (ఇం.మీ)లకు 2019-20 నుండి 2028-29 విద్యా సంవత్సరము వరకు మొదటి గుర్తింపు అనుమతి మంజూరి కొరకు నిర్దేశము 1 నుండి 7 వరకు గల ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం చెక్ లిస్టు, సందర్శన నివేదిక, ప్రత్యేక నివేదికతో సమర్పించిన ప్రతిపాదనలు పరిశీలించిన అనంతరము ఈ క్రింది అంశముల వారిగా తెలిపిన విధంగా ఇతర పత్రములు బలపరచి సమర్పించనైనది.

అట్టి ప్రతిపాదనలు కూలంకశముగా పరిశీలించిన పిదప సూచన 1 నుండి 7 వరకు గల ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జిల్లా విద్యాశాఖాధికారి, నల్లగొండ గారికి గల అధికార పరిధికి లోబడి యస్.ఆర్.ప్రైమ్ (S.R.Prime) స్కూల్ (ఇ.మీ) చర్లపల్లి (గ్రా) ,నల్లగొండ (మం) నల్లగొండ జిల్లాకు సంబంధించిన నర్సరీ నుండి 7 తరగతులకు (ఇం.మీ)లకు 2019-20 నుండి 2028-29 విద్యా సంవత్సరము వరకు మొదటి గుర్తింపు అనుమతి చేస్తూ అనుమతి మంజూరి నిమిత్తము ఈ దిగువ పేర్కొనబడిన నియమ నిబంధనలు తూ.చా. తప్పకుండా పాటించుచూ పాఠశాల నడుపుటకు ఆదేశిస్తూ మొదటి గుర్తింపు అనుమతి చేస్తూ ఉత్తర్వులు జారీ చేయనైనది.

01. పాఠశాల యాజమాన్యము వారు కాలానుగుణముగా ఎప్పటికప్పుడు ప్రభుత్వము లేదా సంబంధిత అధికారి గారిచేజారీ చేయబడిన నిబంధనలకు లోబడి పాఠశాల నడుపవలెను.

02. పాఠశాల ఆ ప్రాంతములో విద్యార్థులందరికీ విద్య నేర్పుటకు చర్యలు గైకొనవలెను.

03. ఈ పాఠశాల యాజమాన్యము వారు తెలంగాణ ప్రభుత్వముచే జారీ చేయబడిన సిలబస్/కరికులంను పాటించవలెను.

04. పాఠశాల యాజమాన్యము వారు తెలంగాణ ప్రభుత్వము చే జారిచేయబడిన పాఠశాల సమయపాలన, కరికులం, మరియు సెలవులు పాటించవలెను.

05. సూచన 1 లోని ప్రభుత్వ ఉత్తర్వులో పేర్కొనబడిన ప్రకారము తగు విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులను స్టాఫ్ ప్యాట్రన్ ప్రకారము మాత్రమే నియామకము చేయవలెను.

06. పాఠశాలకు సంబంధించిన ఫలితము సంతృప్తికరముగా ఉండవలెను.

07. పాఠశాల యజమాన్యము వారు రికార్డ్స్,అక్కౌంట్స్ పరిశీలన నిమిత్తము ప్రతి విద్యా సంవత్సరము సెప్టెంబర్ 30 లోగా జిల్లా విద్యాశాఖాధికారి, నల్లగొండ గారికి సమర్పించవలెను.

డి.**ఎండోమెంటు ఫండ్**: యాజమాన్యము వారు ఎండోమెంటు ఫండు నిమిత్తము రూ50,000/-లు కిసాన్ వికాస్ ద్వీకరణ పత్రముల ద్వారా వ్యవహార్త మరియు జిల్లా విద్యా శాఖాధికారి, నల్లగొండ గారి పేరన సంబంధిత పోస్టాఫీసు నందు డిపాజిట్ చేసినట్లుగా ఇందు వెంట కిసాన్ వికాస ధృవీకరణ పత్రముల జిరాక్స్ ప్రతులు జతపరచనైనది.

ఇ. **భవన వసతి** : పాఠశాల యందు మొత్తము 10 గదులు కలవు. గదులలో 8 నుండి 10 తరగతులకు గాను సరిపోను గదులు ఏర్పాటు చేసినారు. పాఠశాల భవనములో నిర్వహించబడుచున్నది. ప్రధానోపాధ్యాయులకు, కార్యాలయమునకు ఆటవస్తువులు ప్రయోగశాలలకు,గ్రంధాలయమునకు, కంప్యూటర్ ల్యాబ్ కు విడివిడిగా గదులు ఏర్పాటు చేసియున్నారు.ఇందు వెంట భవన నమూనా,భవన నిర్మాణ స్థితి, కిరాయినామా పత్రమును జతపరచనైనది.

ఎఫ్. **ఆటస్థలము** : పాఠశాల ఆవరణ యందు 2000.00 (sq.Mtrs) చదరపు మీటర్ల ఆటస్థలము కలదు.అట్టి స్థలమును గదులతో కూడిన భవన పటమునందు చూపనైనది.ఇందు వెంట ఆటవస్తువుల జాబితాను జతపరచనైనది.

జి. **ఉపాధ్యాయుల వివరములు**: పాఠశాల యందు పనిచేయుచున్న ఉపాధ్యాయుల వివరములు కేటగిరీ వారీగా దిగువ చూపనైనది.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. ప్రధానోపాధ్యాయులు : | - 01 | | 6.రికార్డు అసిస్టెంట్ : | - | 00 |
| 2. స్కూలు అసిస్టెంట్లు : | - 07 | | 7.జూనియర్ అసిస్టెంట్ : | - | 01 |
| 3. పండిట్స్ :- | - 00 | | 8.అటెండర్స్: | - | 01 |
| 4. సహ ఉపాధ్యాయులు : | - 00 | | 9. ఆయా:/ స్వీపర్ | - | 01 |
| 5. పి.ఇ.టి లు : | - 01 | | | | |

మొత్తము 09 మంది ఉపాధ్యాయులు పనిచేయుచున్నారు, మరియు 3 గురు బోధనేతర సిబ్బంది పనిచేయుచున్నారు. అందరు ఉపాధ్యాయులు శిక్షణ కలిగిన వారు మాత్రమే పని చేయుచున్నారు.ఇందు వెంట వారి జాబితాను మరియు వారి విద్యార్హత ధృవీకరణ పత్రముల జిరాక్స్ ప్రతులు జతపరచనైనది.

హెచ్. **విద్యార్థుల సంఖ్యా వివరములు**: తరగతి వారీగా విద్యార్థుల సంఖ్యా వివరములు దిగువ చూపనైనది.

| తరగతి | 8 వ | 9 వ | 10 వ | మొత్తము |
|---|---|---|---|---|
| నమోదు | 71 | 68 | 48 | 187 |

తరగతి వారీగా విద్యార్థుల సంఖ్య తృప్తికరము. ప్రతి తరగతికి హాజరు పొత్తములు అమలులో కలవు అని పర్యవేక్షణ అధికారి గారి నివేదికలో తెలిపినారు.ఇందు వెంట విద్యార్థుల సంఖ్యా వివరముల జాబితా జతపరచనైనది.

ఐ. **ఫర్నీచరు**: పాఠశాల యందు ఉపాధ్యాయులకు,విద్యార్థులకు మరియు కార్యాలయ సిబ్బందికి అవసరమగు ఫర్నిచర్ ను సమకూర్చినట్లుగా తెలిపినారు.అట్టి జాబితాను ఇందు వెంట జతపరచనైనది.

జె. **గ్రంధాలయ పుస్తకములు**: పాఠశాల యందు మొత్తము 597 గ్రంధాలయ పుస్తకములను ఏర్పాటు చేసినారు.గ్రంధాలయ పుస్తకముల జాబితాను ఇందు వెంట జతపరచనైనది.

కె. **సైన్స్ పరికరములు**: పాఠశాల యందు నూతన సిలబస్ ప్రకారము సైన్స్ పరికరములను మరియు సైన్స్ కు సంబంధించిన పఠములను ఏర్పాటు చేసినట్లుగా ఇందు వెంట జాబితాను జతపరచనైనది.

కొనసాగింపు ......3/-

తెలంగాణ ప్రభుత్వము

విద్యాశాఖ

బి .భిక్షపతి ,ఎం.ఎ,బి.ఎడ్., (పూ॥అ॥)
జిల్లా విద్యాశాఖాధికారి
నల్లగొండ.

శ్రీయుత ప్రాంతీయ సంయుక్త సంచాలకులు,
పాఠశాలల విద్య, హైదరాబాదు గారికి.

<u>లేఖ నెం.5128/1/బి2 /2020, తేది:16 .10.2020</u>

ఆర్యా!

విషయము:- సెకండరీ విద్య – అన్ – ఎయిడెడ్ – యస్.ఆర్. ప్రైమ్ (SR PRIME) హై స్కూల్ (ఇం.మీ) చెర్లపల్లి.(గ్రా) నల్లగొండ (మం) నల్గొండ జిల్లాకు సంబంధించి 2019-20 నుండి 2028-2029 విద్యా సంవత్సరము వరకు 8వ తరగతి నుండి 10 తరగతులకు (ఇం.మీ) మొదటి గుర్తింపు అనుమతి మంజూరి కై ప్రతిపాదనలు సమర్పించుట - గురించి.

సూచన :
1. ప్రభుత్వ ఉత్తర్వు నెం. 01, విద్య,తేది.01.01.1994.
2. ప్రభుత్వ ఉత్తర్వు నెం. 91, విద్య,తేది.02.07.2005.
3. ప్రభుత్వ ఉత్తర్వు నెం. 114, విద్య,తేది.30.08.2005.
4. ప్రభుత్వ ఉత్తర్వు నెం. 41, విద్య,తేది.11.05.2006.
5. ప్రభుత్వ ఉత్తర్వు నెం. 23, విద్య,తేది.23.03.2006.
6. ప్రభుత్వ ఉత్తర్వు నెం. 58, విద్య,తేది.13.07.2006.
7. ప్రభుత్వ ఉత్తర్వు నెం. 74, విద్య,తేది.11.09.2006.
8. ఉప విద్యాశాఖాధికారి, నల్లగొండ గారి లేఖ సంఖ్య: 5128/బి7/2020,తేది:12.10.2020.

%% * %%

సూచన – 8 ద్వారా ఉప విద్యాశాఖాధికారి, నల్లగొండ గారిచే సమర్పించబడిన యస్.ఆర్. ప్రైమ్ (SR PRIME) హై స్కూల్ (ఇం.మీ) చెర్లపల్లి.(గ్రా) నల్లగొండ (మం) నల్గొండ జిల్లాకు సంబంధించి 2019-20 నుండి 2028-2029 విద్యా సంవత్సరము వరకు 8వ తరగతి నుండి 10 తరగతులకు (ఇం.మీ) మొదటి గుర్తింపు అనుమతి మంజూరీకై ప్రతిపాదనలు సూచనలోని (8) వ లేఖ ద్వారా సమర్పించనైనది. అందు తెలిపిన వివరముల ప్రకారము చెక్ లిస్టు,సందర్శన నివేదిక,ప్రత్యేక నివేదిక మరియు నిర్దేశము – 1 నుండి 7 వరకు గల ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము ఈ క్రింది అంశముల వారీగా తెలిపిన విధముగా ఇతర పత్రములతో జతపరచి సమర్పించనైనది.

ఎ. <u>**ఎడ్యుకేషనల్ సొసైటి:**</u> ఈ పాఠశాల సర్వహిత ఎడ్యుకేషనల్ సొసైటి అను యాజమాన్య కమిటీ ఆధ్వర్యములో 8వ తరగతి నుండి 10 తరగతులకు (ఇం.మీ) బాల బాలికలచే నిర్వహించబడుచున్నది. ఇట్టి సొసైటీ సభ్యులపై ఎలాంటి కోర్టు కేసులు గాని, ఎలాంటి ఫిర్యాదులు గాని, లేవనీయు తెలియజేయుచు ఇందు వెంట సొసైటీ రిజిస్ట్రేషన్ ప్రతిని,బైలాస్ ప్రతిని జతపరచనైనది.

బి. <u>**ప్రారంభ/గుర్తింపు అనుమతి వివరములు:**</u> ఈ పాఠశాలకు శ్రీయుత ప్రాంతీయ సంయుక్త సంచాలకులు,పా.విద్య,హైద్రాబాదు గారి ఉత్తర్వు నెం.735/A2/2019, తేది.10.12.2019 ప్రకారము 8వ తరగతి నుండి 10 తరగతులకు (ఇం.మీ) 2019-20 విద్యా సంవత్సరము ప్రారంభ అనుమతి మంజూరీ గావించబడినది. అట్టి ఉత్తర్వు ప్రతిని ఇందు వెంట జత పరచనైనది.

సి. <u>**పర్యవేక్షణ రుసుము:**</u> పాఠశాల యాజమాన్యమువారు పర్యవేక్షణ రుసుము రూ.5000/-లు చాలను నెం.0200135472, తేది: 05.06.2020.నల్లగొండ ట్రెజరీ కార్యాలయము పేరును యస్.బి.ఐ.మెయిన్ బ్రాంచ్ నల్లగొండ ద్వారా ప్రభుత్వ ఖాతా నందు జమచేసినారు.చాలాను ప్రతిని ఇందు వెంట జతపరచనైనది.

కొనసాగింపు ...... 2/-

08. పాఠశాల గవర్నింగ్ బాడి ఫీజు, జీతములను నిర్ణయించి జిల్లా విద్యాశాఖాధికారి గారిచే ప్రతి సంవత్సరము. ఆమోదించుకోవలెను..

09. పాఠశాల గుర్తింపుకు సంబంధించి ఈ ఉత్తర్వుల నందు నమోదు చేయబడని అన్ని ప్రభుత్వ ఉత్తర్వులలోని నిబంధనలు కూడా పాటించవలెను.

10. పాఠశాల గుర్తింపుకు సంబంధించి ఈ ఉత్తర్వుల నందు నమోదు చేయబడని అన్ని ఫీజులు గవర్నింగ్ బాడి ఆమోదము తో మాత్రమే వసూలు చేయవలెను.

11. పాఠశాల యజమాన్యము వారు, తల్లిదండ్రులకు మరియు పర్యవేక్షణ అధికారి గారికి, జిల్లా విద్యా శాఖాధికారి గారికి కనీసం 6 నెలలు ముందస్తు సమాచారము ఇచ్చిన తదుపరి మాత్రమే పాఠశాల మూసి వేయవలెను.

12. పాఠశాల మూసివేత విషయమై సంబంధిత అధికారుల అనుమతి పొందిన పిదప, వేసవి సెలవులు ప్రారంభమైన రోజు నుంచి మాత్రమే పాఠశాలను మూసివేయాలి.

13. పాఠశాల యాజమాన్యము గుర్తింపు కొరకు ప్రతిపాదనలు, ప్రస్తుత గుర్తింపు కాలపరిమితి ముగియటానికి కనీసం 6 నెలల ముందు ప్రతిపాదనలు సమర్పించవలెను.

14. పాఠశాల పేరును జిల్లా కామన్ పరీక్షల సంస్థ నందు నమోదు చేసుకొనవలెను, తెలంగాణ ప్రభుత్వము నిబంధనల మేరకు పాఠశాలల పని వేళలు, టర్మ్ సెలవులు అనగా దసరా,సంక్రాంతి మరియు రెండవ శనివారము మొదలగునవి తూ.చ.తప్పకుండా పాటించవలెను.

15. ప్రతి సంవత్సరము విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించవలెను.

16. పాఠశాల యజమాన్యము వారు ప్రభుత్వ నిబంధనలకు లోబడి ప్రభుత్వ ఆదేశానుసారము పాఠశాల నిర్వహణ గావించవలెను.

ఈ ఉత్తర్వులు అందినట్లుగా తిరిగి రశీదును ఇవ్వగలందులకు కోరనైనది.

జిల్లా విద్యాశాఖాధికారి,
నల్లగొండ. 14/3/19
15/3

వ్యవహర్త, – యస్, ఆర్.ప్రైమ్ (S.R.Prime) స్కూల్ (ఇ.మీ) చర్లపల్లి (గ్రా) ,నల్లగొండ (మం)నల్లగొండ జిల్లా గారికి
ప్రతి: మండల విద్యాధికారి, నల్లగొండ గారికి తగు సమాచార నిమిత్తము పంపనైనది.

Received by
[illegible]
15/03/19